క్లుప్తంగా

సర్వజన ఆస్పత్రిలో సమస్యలపై పేర్ని నాని ఆరా



మచిలీపట్నంటౌన్: సర్వజన ఆస్పత్రిలో రోగుల సమస్యల పరిష్కారంపై స్థానిక ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) దృష్టి సారించారు. బుధవారం ఆయన ఆస్పత్రిలో పలు విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చీలి రవీంద్రతో కలిసి పర్యటించి ఏ విభాగంలో ఏ పరికరాలు అవసరం, ఏయే పరికరాలకు మరమ్మతులు చేయించాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

పౌష్టికాహారం పంపిణీ

మచిలీపట్నంటౌన్: 41వ డివిజన్ బలరాము నిపేట రాజీవ్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు బుధవారం పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

జంగిల్ క్లియరెన్స్

అవనిగడ్డ: కొత్తపేట శ్మశాన వాటికలో ఏపుగా పెరిగిన ముళ్ళ చెట్లు, పిచ్చి మొక్కలను జేసీబీతో తొలగించారు. నాలుగు రోజుల నుంచి జరుగుతున్న పనులను బుధవారం సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఈఓ తోట శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ సత్యనారాయణ పర్యవేక్షించారు.

చలివేంద్రం ప్రారంభం

కోనేరుసెంటర్: సమాజసేవలో అందరూ భాగస్వాములు కావాలని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కిట్టు అన్నారు. నవీన్‌మిట్టల్ కాలనీలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించి చలివేంద్రం నిర్వాహకులైన కాలనీ యువకులను అభినందించారు. నాయకులు జక్కుల ఆనంద బాబు, బందెల థామస్ నోబుల్ పాల్గొన్నారు.

25 నుంచి క్రికెట్ టోర్నీ

మోపిదేవి(అవనిగడ్డ): ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లా స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 25 నుంచి జరుగుతుందని నిర్వాహకులు ఎం.శ్రీనివాసరావు, కె.శివనాగరాజు తెలిపారు. మోపిదేవి జెడ్పీ పాఠశాల ఆవరణలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎంకేపీ ఆటో ఫైనాన్స్, శ్రీ సాయి మేఘన చికెన్ సెంటర్ ఆధ్వర్యంలో నాకౌట్ పద్ధతిలో ఈ టోర్నమెంట్ జరుగుతుందన్నారు. ఈనెల 24వ తేదీలోగా టీములను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. విజేతలకు నగదు బహుమతులు ఉంటాయన్నారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

అవనిగడ్డ: పులిగడ్డ-పెనుమూడి వారధిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందారు. తీవ్రంగా గాయపడి విజయవాడలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు బుధవారం పరామర్శించారు. పడమటి లక్ష్మణరావు చికిత్స పొందుతూ మృతిచెందగా బుధవారం ఎమ్మెల్యే సింహాద్రి ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. చికిత్స పొందుతున్న గోళ్ల ఝాన్సీలక్ష్మిని ఎమ్మెల్యే సింహాద్రి పరామర్శించారు. అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ పరామర్శించారు.

ముగిసిన సైకిల్ యాత్ర

కోడూరు: కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పిస్తూ పని దినాలను 100 రోజుల నుంచి 200 రోజులకు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. రఘు డిమాండ్ చేశారు. రైతు, కూలీల సమస్యల పరిష్కరించాలని కోరుతూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14న ప్రారంభమైన సైకిల్ యాత్ర బుధవారం కోడూరులో ముగిసింది. విశ్వనాథపల్లి, జయపురం వద్ద ఉపాధి కూలీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంఘ నాయకులు పాల్గొన్నారు.

గొడుగుల పంపిణీ

మచిలీపట్నంటౌన్: భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ఆరాధనోత్సవాల్లో భాగంగా బుధవారం పలు ప్రాంతాల్లో మహిళా చిరు వ్యాపారులకు గొడుగులు, పాదరక్షలను పంపిణీ చేశారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ పోతుకూచి ఆంజనేయకుమార్, మహిళా విభాగం ఇన్‌చార్జ్ బి. కాళికాదేవి పాల్గొన్నారు.

వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయిద్దాం

పెడన: వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించేందుకు సహకరించాలని జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ కె. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన పెడన మున్సిపల్ కమిషనర్ ఎం. అంజయ్యను కలిసి మాట్లాడారు. ఈనెల మూడో వారం నుంచి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయిద్దామని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు. పెడన పశుసంవర్ధక శాఖాధికారి కె. బాబూరావు, నందమూరు పశువైద్యాధికారి అల్తాఫ్‌హుస్సేన్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

చిలకలపూడి(మచిలీపట్నం): జగనన్న లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన చాంబర్‌లో జగనన్న ఇళ్ల నిర్మాణాల పురోగతి, లేఅవుట్లలో సమస్యలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 93,245 గృహాలు మంజూరు కాగా ఇప్పటివరకు 15 వేల గృహాల నిర్మాణాలు పూర్తి చేసుకున్నాయన్నారు. మరో 30 వేల గృహాలు వివిధ స్థాయిల్లో నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. ఈ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 699 లేఅవుట్లకు గానూ 287 లేఅవుట్లలో విద్యుద్దీకరణ పనులు పూర్తయ్యాయని, మిగిలిన లేఅవుట్లలో విద్యుద్దీకరణ పనులు పూర్తి చేయడానికి లైన్ మార్కింగ్, అప్రోచ్ రహదారులు పూర్తి చేయాలని చెప్పారు. జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా లేఅవుట్లకు నీటి సరఫరా ఏర్పాటు చేయాలన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసే కన్నా తాత్కాలిక పైప్‌లైన్లు



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ఏర్పాటు చేసి కరగ్రహారం లేఅవుట్‌కు నీటి వసతి కల్పించాలన్నారు. హౌసింగ్ పీడీ జీవీ సూర్యనారాయణ, డీఆర్డీఏ పీడీ పీఎస్ఆర్ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణరాజు, విద్యుత్‌శాఖ ఈఈ ఎం. భాస్కరరావు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి

చిలకలపూడి(మచిలీపట్నం): మే నెల మొదటి వారంలో ప్రారంభించనున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పటిష్టవంతంగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి పూనం మాలకొండయ్య జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. ప్రధానంగా ప్రజల నుంచి రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మునిసిపల్ పరిపాలన, పోలీస్ తదితర అంశాలపై ఎక్కువగా అర్జీలు వస్తుంటాయన్నారు. అర్జీలు గడువు దాటకుండా సకాలంలో పరిష్కరించాల్సి ఉందని చెప్పారు. ప్రజల్లో ప్రభుత్వ ప్రతిష్ట మరింత మెరుగుపడేలా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, అంగన్‌వాడీ కేంద్రాలు సజావుగా పనిచేసేలా సిబ్బందిని అప్రమత్తం చేయాలని చెప్పారు. అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలని, అర్జీలలో ఎక్కువగా ఏ ప్రాంతాల నుంచి, ఏ అంశాలపైన, ఏ సమస్య పైన ఎక్కువగా వస్తున్నాయో వాటిని విశ్లేషించాల్సిన అవసరం ఉందన్నారు. డీఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, కేఆర్ఆర్‌సీ డెప్యూటీ కలెక్టర్ నారాయణరెడ్డి, జెడ్పీ సీఈఓ వి. జ్యోతిబసు, డీఎల్‌డీఓ సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

కోడూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు సక్రమంగా అందుతున్నాయని, మళ్లీ ఆయనే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. సాలెంపాలెం సచివాలయ పరిధిలోని నారేపాలెం, సాలెంపాలెం గ్రామాల్లో బుధవారం రమేష్‌బాబు, యువనేత సింహాద్రి వికాస్‌లు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. గత ప్రభుత్వ పాలకులు ఎన్నికలు ముగిసిన తర్వాత ఐదేళ్ల వరకు ప్రజల ముఖం చూసేవారు కాదని, ఇప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చామని గడప గడపకు తిరుగుతూ ధైర్యంగా, గర్వంగా చెప్పగలుగుతున్నామన్నారు.

నిషేధిత భూముల సమస్య పరిష్కారంపై హర్షం..

ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న నిషేధిత భూముల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంపై అన్నదాతలు ఎమ్మెల్యే రమేష్‌బాబు వద్ద హర్షం వ్యక్తం



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

చేశారు. గత పాలకులు తమ భూములను నిషేధిత జాబితాలో చేర్చితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాటికి విముక్తి కల్పించి తమ పాలిట దైవంగా మారారని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, రైతు విభాగం జిల్లా కార్యదర్శి కొండవీటి వీరవెంకట నారాయణరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఇంకొల్లు శేషగిరిరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ కటకం కుటుంబరావు, ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్నా ప్రసాద్, ఎంపీడీఓ పాండురంగారావు పాల్గొన్నారు.

బలహీనవర్గాల ఆశాజ్యోతి లచ్చన్న

పెడన: స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న అని పలువురు వక్తలు కొనియాడారు. బడుగుల అభ్యున్నతికి ఆయన నిరంతరం పరితపించారని, వారి ఆశయ సాధనకు కృషి చేయాలని చెప్పారు. లచ్చన్న వర్ధంతి కార్యక్రమాలు బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించారు. గూడూరు రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బండారు మల్లికార్జునరావు, కౌన్సిలర్లు పిచ్చిక సతీష్‌బాబు, వీరంకి నరసింహారావు, నాయకులు పాల్గొన్నారు. మండలంలోని బలిపర్రు గ్రామంలో లచ్చన్న విగ్రహానికి ఎంపీపీ రాజులపాటి వాణి, అచ్యుతరావు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పండ్లు పంపిణీ చేశారు. బొర్రా కాశీవిశ్వేశ్వరరావు, పామర్తి వెంకటేశ్వరరావు, కాగిత సాంబశివరావు పాల్గొన్నారు.

● **మచిలీపట్నంటౌన్:** స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని గౌతు లచ్చన్న విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా కార్యాలయంలో గౌతు లచ్చన్న చిత్రపటానికి సంఘం జిల్లా అధ్యక్షుడు కుక్కల వీరవెంకట సత్యనారాయణ, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర



బందరులో నివాళులర్పిస్తున్న పేర్ని కిట్టు తదితరులు



పెడన వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న మల్లి తదితర నాయకులు

కార్యదర్శి పెద్దిబోయిన నాగరాజు, వేముల శ్రీనివాసరావు, సంఘ జిల్లా నాయకులు వేముల శ్రీనివాసరావు, గువ్వల కోటయ్య, ఎస్టీ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు కుంభా ఆదిలక్ష్మి, బీసీ సంఘం నగర మహిళా అధ్యక్షురాలు నూర్జహాన్, ఉపాధ్యక్షురాలు బీబీ ఫాతిమా, పట్టణ యువత ఉపాధ్యక్షుడు బి. సురేష్ తదితరులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. సుబ్రహ్మణ్యం బస్టాండ్ సెంటరులోని గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో..

పెడన: మహాత్మాగాంధీ మున్సిపల్ కాంప్లెక్స్‌లోని మహాత్ముని విగ్రహం వద్ద గౌతులచ్చన్న చిత్రపటానికి అఖిలపక్ష నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు బండారు మల్లికార్జునరావు, వీరంకి నరసింహారావు, కొనకళ్ల జగన్నాథం, బెజవాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బడుగుల పక్షపాతి గౌతు లచ్చన్న

కోనేరుసెంటర్: బడుగు, బలహీన వర్గాల పక్షపాతి సర్దార్ గౌతులచ్చన్న అని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కిట్టు అన్నారు. పార్టీ కార్యాలయంలో లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముస్లిం మైనార్టీ జోనల్ ఇన్‌చార్జ్ షేక్ సలార్‌దాదా, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కన్వీనర్లు శీలం మారుతీరావు, చిటికెన నాగేశ్వరరావు, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్సీ కమిషన్ చైర్మన్

చిలకలపూడి(మచిలీపట్నం): కలెక్టర్ పి. రాజాబాబును రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్‌ప్రసాద్ బుధవారం ఆయన చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈ నెల 22వ తేదీన మచిలీపట్నం పోర్టురోడ్డులో అంబేడ్కర్ జీవిత చరిత్రపై 'సంఘం శరణం గచ్ఛామి' నాటిక ప్రదర్శన ఉంటుందని, కార్యక్రమానికి కలెక్టర్ పి. రాజాబాబు, ఎస్పీ జాషువాను ఆహ్వానించామని విక్టర్‌ప్రసాద్ 'సాక్షి'కి తెలిపారు.

అంబేడ్కర్ చిత్రపటం బహూకరణ

చిలకలపూడి(మచిలీపట్నం): ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ పి. రాజాబాబును ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు బుధవారం మర్యాద



కలెక్టర్ రాజాబాబుతో మాట్లాడుతున్న విక్టర్‌ప్రసాద్

పూర్వకంగా కలిశారు. ఆయన చాంబర్‌లో సంఘ నాయకులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాన్ని ఆయనకు బహూకరించారు. సంఘ జిల్లా అధ్యక్షులు యర్రా సునీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మద్దాల కృష్ణకుమార్, ఉపాధ్యక్షుడు తూము వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

లే అవుట్లలో వేగంగా మౌలిక వసతుల కల్పన

జేసీ అపరాజితసింగ్

కోనేరుసెంటర్: కరగ్రహారం లేఅవుట్‌లో గృహ నిర్మాణాలతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కరగ్రహారం లేఅవుట్ సందర్శించి ఏ, డి, ఈ, ఎల్ బ్లాకులలో గృహ నిర్మాణాలను ఆమె పరిశీలించి మాట్లాడారు. ఇప్పటివరకు 250 గృహాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని చెప్పారు. ఏ బ్లాక్‌లో అప్రోచ్, అంతర్గత రహదారులు నిర్మించామని, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వనున్నామని, మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. గృహ నిర్మాణాలకు బ్యాంకుల ద్వారా డ్వాక్రా గ్రూపు సభ్యులకు రుణాలు మంజూరు చేయిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, తహసీల్దార్ డి. సునీల్ బాబు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం పరిశీలన..

చిలకలపూడి(మచిలీపట్నం): మచిలీపట్నం నగరంలోని సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్ పరిశీలించారు. కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఫిజియోథెరపీ కోసం అవసరమైన పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, ఎంఈఓ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

బందరు పోర్టు కనెక్టివిటీ రహదారి పనుల పరిశీలన

కోనేరుసెంటర్(మచిలీపట్నం): బందరు పోర్టు అభివృ



కరగ్రహారం జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు పరిశీలిస్తున్న జేసీ అపరాజితసింగ్

ద్ధి పనుల్లో భాగంగా మండలంలోని మేకవానిపాలెంలో జరుగుతున్న పోర్టు కనెక్టివిటీ రహదారి నిర్మాణ పనులను జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితసింగ్ బుధవారం పరిశీలించారు. ఎంయూడీఏ మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించి, చేపట్టాల్సిన పనులు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణ, బ్యాక్ వాటర్, డ్రెడ్జింగ్ ప్రాంతాలను జేసీ పరిశీలించి మాట్లాడారు. బందరు పోర్టు నిర్మాణానికి అవసరమైన యంత్రాలతో మెటీరియల్ తరలించేందుకు వీలుగా పోర్టు కనెక్టివిటీ రహదారి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పనులను మరింత వేగంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే నెలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోర్టు పనులు ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు పనులు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పనులు ప్రారంభించగానే నిర్మాణ పనులు మొదలుపెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మేఘా ఇంజినీరింగ్ జనరల్ మేనేజర్ తులసీదాస్, రైట్స్ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ సూర్య, బందరు తహసీల్దార్ డి.సునీల్‌బాబు పాల్గొన్నారు.

గడప గడపలో సంతోషం

కృత్తివెన్ను: సంక్షేమ పథకాల అమలుతోపాటు ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మౌలిక వసతులు కల్పిస్తున్నారని, దీంతో ప్రతి గడపలోనూ సంతోషం వెల్లివిరుస్తోందని పలువురు నాయకులు అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం కృత్తివెన్ను మండలంలో ఉత్సాహంగా సాగుతోంది. నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న రాష్ట్రానికి చేసిన మంచిని వివరిస్తున్నారు. చాలా చోట్ల మహిళలు తమకు కలిగిన లబ్ధిని వారే వివరిస్తూ జగనన్నను ఆశీర్వదిస్తున్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ గంగాధర్, నాయకులు వెంకట్రాజు, కూనసాని లక్ష్మాజీ, రేవు నరసింహారావు, కొక్కిలిగడ్డ బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

● **కోడూరు:** జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం బుధవారం కోడూరు, ఉల్లిపాలెం, పిట్టల్లంక సచివాలయాల పరిధిలో బుధవారం నిర్వహించారు. మండల సచివాలయాల కన్వీనర్ కడవకొల్లు శ్రీనివాసరావు పర్యవేక్షణలో సచివాయాల కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, రైతు విభాగం జిల్లా కార్యదర్శి కొండవీటి వీరవెంకటనారాయణరావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

13వ రోజు ప్రజల నీరాజనం

మచిలీపట్నంటౌన్: 20వ డివిజన్ గిలకలదిండిలో కార్పొరేటర్ తిరుమలశెట్టి ప్రసాద్, పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు.



లక్ష్మీపురంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న నాయకులు



బందరు గిలకలదిండిలో కరపత్రాలు అందజేస్తున్న కార్పొరేటర్ ప్రసాద్, గృహ సారథులు

16వ డివిజన్‌లో కో-ఆప్షన్ సభ్యుడు తుమ్మలపల్లి జగన్నాథం ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. 8వ డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీలో కార్పొరేటర్ చిన్నా, కన్వీనర్ వీజీఎస్ మాస్టార్, గృహ సారథులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. 39వ డివిజన్‌లో కార్పొరేటర్ గోపిశెట్టి సతీష్, నాయకులు బోగాదుల సూరి తదితరులు గృహాలను సందర్శించారు. 36వ డివిజన్‌లో కార్పొరేటర్ మాచవరపు రాంప్రసాద్, కో-ఆప్షన్ సభ్యురాలు మట్టా తులసి, సచివాలయ కన్వీనర్లు జవ్వాది రాంబాబు, దార్ల చెన్నకేశవరావు, గృహ సారథులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. 40వ డివిజన్‌లో పార్టీ నాయకులు గోళ్ల నాగరాజు, పళ్లెం కళ్యాణ్, తరకటూరి సీతారాముడు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు.

● **చల్లపల్లి:** జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు తుమ్మల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ఇస్లాంనగర్, బీసీ కాలనీ, పెదకళ్లేపల్లి రోడ్డుల్లో మండల జేసీఎస్ కన్వీనర్ యడ్ల జగదీష్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల అభిప్రాయాలు సేకరించారు. పీఏసీఎస్ చైర్మన్ పాగోలు నాగ సీతారామారావు (ఫణి), వెనిగళ్ల తారక జగదీష్, అబ్దుల్ కమాల్, వెనిగళ్ల తారక జగదీష్, అల్లంశెట్టి చలం, ఎస్.రమణ పాల్గొన్నారు.

● **పెదప్రోలు(మోపిదేవి):** పెదప్రోలు గ్రామంలో పీఏసీఎస్ చైర్ పర్సన్ ఆది రాంబాబు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో నిర్వహించారు. చిరువోలు దళితవాడలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఉపాధి హామీ పనులు

కృత్తివెన్ను: మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. తాగునీటి చెరువులు, పశువుల చెరువులతో పాటు గ్రామీణ అనుసంధాన రోడ్లు, పంట కాలువల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయని ఎంపీడీఓ పిచ్చిబాబు తెలిపారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో కూలీలు ఉదయాన్నే పనుల్లోకి వచ్చి వారికి నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు ముగించుకుని వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బుధవారం మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో 96 పనుల్లో 4,174 మంది కూలీలు పాల్గొన్నారని ఇన్‌చార్జి ఏపీఓ, ఈసీ హర్షవర్ధన్ తెలిపారు.

కొక్కిలిగడ్డలో పనులు ప్రారంభం

కొక్కిలిగడ్డ(మోపిదేవి): కొక్కిలిగడ్డ గ్రామంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ దిడ్ల జానకీరాంబాబు, ఎంపీటీసీ సభ్యులు దిడ్ల రాణి బుధవారం ప్రారంభించారు. టీఏ హరిబాబు నాయక్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరంలో 15 వేల పని దినాలకు రూ. 40 లక్షల 80 వేలతో అంచనాలు తయారు చేశామని చెప్పారు. ఉప సర్పంచ్ ముమ్మనేని బాబూరావు, మండల కో-ఆప్షన్ సభ్యుడు చందన రంగారావు, పంచాయతీ కార్యదర్శి రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గా-గణపేశ్వరుని కల్యాణం

గణపేశ్వరం(నాగాయలంక): గణపేశ్వరంలోని దుర్గా-గణేశ్వరస్వామి, పార్వతీ-సంగమేశ్వర స్వామి ఆలయాల్లో మూడు రోజుల పాటు జరిగిన కల్యాణ బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. మంగళవారం రాత్రి దుర్గా-గణేశ్వర స్వామి, పార్వతీ-సంగమేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మండల శ్రీరామచంద్రమూర్తి తనయుడు మండల వెంకటస్వామి నాయుడు, ప్రత్యూష దంపతులు పీటలపై కూర్చుని కల్యాణం పూజలు జరిపారు. తొలుత జగజ్యోతి, ఎదుర్కోలు వేడుక నిర్వహించారు. బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు, హోమాలు, వసంతోత్సవం జరిగాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి పామర్తి సీతారామయ్య పర్యవేక్షణలో భక్తులకు అన్నసంతర్పణ చేశారు. జీకే నటరాజ్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో గిరి మాస్టర్ నేతృత్వంలో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన, రేలారే రేలా మ్యూజికల్ నైట్, జానపద నృత్యాలు అలరించాయి.



కల్యాణం పూజలో వెంకటస్వామినాయుడు, ప్రత్యూష దంపతులు, ధర్మకర్త రాంబాబు తదితరులు

ఆర్‌పేట పీఎస్ ఎదుట గ్రామస్తుల ఆందోళన

కోనేరుసెంటర్: పెడన మండలం కాకర్లమూడి సర్పంచ్ పట్ల దురుసుగా ప్రవర్తించిన బందరు రూరల్ ఎస్ఐ చాణక్యపై చర్యలు తీసుకోవాలని కాకర్లమూడి గ్రామస్తులు డిమాండ్ చేశారు. సర్పంచ్‌పై రూరల్ ఎస్ఐ చర్యను నిరసిస్తూ బుధవారం ఆర్‌పేట పోలీస్‌స్టేషన్ ఎదుట గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఓ కేసుకు సంబంధించిన విషయమై ఎస్ఐతో మాట్లాడేందుకు వెళ్లిన కాకర్లమూడి సర్పంచ్‌తో ఎస్ఐ సదరు కేసులో నువ్వు కూడా ముద్దాయివేనంటూ బెదిరించటం సరికాదన్నారు. దీనిపై స్పందించిన సీఐ రవికుమార్ సదరు కేసులో కాకర్లమూడి సర్పంచ్ పరసా కామేశ్వరరావు సైతం ముద్దాయిగా ఉన్నారని, దీనికి సంబంధించిన సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. పోలీసు విధులకు ఆటంకం కలిగించడంతో పాటు ఎస్ఐపై దురుసుగా వ్యవహరించిన సర్పంచ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మజ్జిగ పంపిణీ

చల్లపల్లి: పూర్వ విద్యార్థుల సేవాభావం అభినందనీయమని స్వచ్ఛ చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీఆర్కే ప్రసాద్ అన్నారు. స్థానిక సాయినగర్ రోడ్డులో స్వచ్ఛ సుందర చల్లపల్లి, ఎస్ఆర్‌వైఎస్‌పీ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ (1988-2020) సంయుక్త ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు గోవిందరాజుల అశ్విన్ కుమార్, జన్ను వినయ్ ఆర్థిక సహకారంతో వాహన చోదకులు, పాదచారులకు బుధవారం ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మినీ అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్టు అధికారి ఎస్. సువర్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అవనిగడ్డ, బందరు రూరల్, పెడన, బంటుమిల్లి, పామర్రు, గుడివాడ, మొవ్వ, గన్నవరం, ఉయ్యూరు ప్రాజెక్టుల పరిధిలో తొమ్మిది అంగన్‌వాడీ పోస్టులు, నాలుగు మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు, 42 సహాయకురాలు పోస్టులను భర్తీ చేయనున్నామన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు మే 1వ తేదీలోగా ఆయా ప్రాజెక్టుల పరిధిలోని సీడీపీఓ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సమీపంలోని ఐసీడీఎస్ కార్యాలయం అధికారులను సంప్రదించాలన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెడన: ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో తీవ్రంగా గాయపడిన మురాల వెంకటేశ్వరరావు (50) చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెడన మండలం నడుపూరు గ్రామ పంచాయతీ నెరికేపాలెంకు చెందిన మురాల వెంకటేశ్వరరావు (50) తాపీ పనులు చేస్తుంటాడు. రోజూ ద్విచక్ర వాహనంపై మచిలీపట్నం వెళ్లి వస్తుంటాడు. ఈ నెల 4వ తేదీన కొంకేపూడి సమీపంలో బండిపై నుంచి కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వరరావు గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందాడు. వెంకటేశ్వరరావు కుమారుడు నవీన్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ రవిచంద్రకుమార్ కేసు నమోదు చేశారు.

రెడ్‌క్రాస్ వితరణ

పెదకమ్మవారిపాలెం(నాగాయలంక): పెదకమ్మవారిపాలెం గ్రామంలో ఈనెల 16న జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన వేజెండ్ల కుమారస్వామి కుటుంబానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నాగాయలంక సబ్ బ్రాంచి ఆధ్వర్యంలో బుధవారం వంట సామగ్రి, దుస్తులు, దుప్పట్లు, దాతల ఆర్థిక సాయంతో కట్ట బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందచేశారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది వితరణతో రూ. 5 వేల నగదు బాధితుడికి అందజేశారు. రెడ్‌క్రాస్ ప్రెసిడెంట్, తహసీల్దార్ జె.విమలకుమారి, చైర్మన్ భోగాది శివవిష్ణువర్ధన్, ఆర్.ఐ నరహరిశెట్టి నందగీత సారథి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

పెడన: బలిపర్రు గ్రామానికి చెందిన నీలం వెంకమ్మ అనారోగ్యంతో బాధపడుతోంది. మందులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న విషయం వైఎస్సార్ సీపీ నాయకుల దృష్టికి వచ్చింది. ఎంపీపీ రాజులపాటి వాణి, అచ్యుతరావులు ఆ కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థికసాయం బుధవారం అందజేశారు. నాయకులు పాల్గొన్నారు.